మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి జగన్



మొగల్తూరులో అక్కచెల్లెమ్మలకు ఆసరా చెక్కును అందిస్తున్న చీఫ్ విప్ ప్రసాదరాజు, నాయకులు



తూర్పుపాలెంలో డ్వాక్రా మహిళలను సత్కరించిన శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు

చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

మొగల్తూరు: పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మహిళలంతా అండగా నిలవాలని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు కోరారు. శుక్రవారం మొగల్తూరు గ్రామంలో వైఎస్ఆర్ ఆసరా పథకంలో భాగంగా నాలుగో విడత చెక్కును అక్కచెల్లెమ్మలకు అందజేశారు. సభకు మొగల్తూరు, శేరేపాలెం, కొత్తపాలెం, ముత్యాలపల్లి, కొత్తోట, రామన్నపాలెం, వారతిప్ప గ్రామాలకు చెందిన డ్వాక్రా మహిళలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసాదరాజు మాట్లాడుతూ ఎన్నికల ముందు చేపట్టిన పాదయాత్రలో మహిళల కష్టనష్టాలను తెలుసుకుని అధికారంలోకి వచ్చిన తరువాత వారిని ఆదుకుంటానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. హామీకి అనుగుణంగా డ్వాక్రా రుణాలను నాలుగు విడతల్లో రద్దు చేసి అక్కచెల్లెమ్మల ఆర్థిక భారాన్ని తగ్గించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా మహిళలకు ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. మొగల్తూరు మండలంలో 1,566 గ్రూపులకు సంబంధించి 15,642 మంది డ్వాక్రా మహిళలకు నాలుగు విడతలుగా రూ.68.49 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. శుక్రవారం 7 గ్రామాలకు సంబంధించి 791 గ్రూపులకు గానూ 7,876 మంది అక్కచెల్లెమ్మలకు రూ.8.72 కోట్లు చొప్పున నాలుగు విడతగా రూ.34.91 కోట్లు ఆసరా నిధులను అందించామన్నారు. గతంలో ఏ పథకం కావాలన్నా గ్రామాల్లోని జన్మభూమి కమిటీతో మొదలుకుని ప్రతి ఒక్కరికీ లంచాలు ఇస్తేనే మంజూరయ్యేవని, టీడీపీ హయాంలో మహిళలకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చినా నెరవేర్చలేదని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ కమిటీలు లేకుండా కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా ప్రతి పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి మహిళ ఆర్థిక స్వావలంబన సాధించేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టామని, భవిష్యత్‌లోనూ కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులతో పాటు జెడ్పీటీసీ తిరుమాని బాపూజీ, ఎంపీపీ అందే సూర్యావతి భుజంగరావు, వైస్ ఎంపీపీలు కైలా సుబ్బారావు, కవురు సీతామహాలక్ష్మి, నాయకులు కర్రి ఏసుబాబు, మోటుపల్లి రామ భాస్కరరావు, అంద్రాజు చల్లారావు, పడవల సత్యనారాయణ, బోణం నాగలక్ష్మి నర్సింహరావు, రేవు నారాయణమూర్తి, రాంబాబు, తన్నీడి గిరి, కొత్తపల్లి బాబి, రంగిశెట్టి ఏసు, ఉంగరాల రమేష్ నాయుడు, చినిమిల్లి చందు ఎంపీడీవో వి.బాబ్జిరాజు, ఐకేపీ ఏపీఎం సుభాషిణి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



విందు స్వీకరిస్తున్న మహిళలకు శ్రీరంగనాథరాజు అభివాదం

మహిళలకు అండగా జగనన్న

పెనుగొండ: సామాజిక, ఆర్థికంగా మహిళలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రిజర్వేషన్లకు మించి ప్రాధాన్యత ఇస్తూ అండగా నిలిచారని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు అన్నారు. తూర్పుపాలెంలో 4వ రోజు శుక్రవారం జరిగిన వైఎస్ఆర్ ఆసరా.. మనసారా కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. మహిళకు ఎక్కడ ప్రాధాన్యత లభిస్తుందో ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నది సీఎం జగన్ మాట అన్నారు. అమ్మఒడి, వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేదోడు, నవరత్నాల్లో భాగంగా సొంతింటి కల నెరవేర్చడం వంటివి అన్నీ మహిళలకు నేరుగా అందేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయం, వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి వారికి అండగా నిలిచారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి డ్వాక్రా రుణమాఫీ అందించారన్నారు. ఆచంట నియోజకవర్గంలో వేలాది మంది మహిళలకు మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు తోబుట్టువులా ఆత్మీయ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రాబోయే ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి మహిళలు తూర్పుపాలెంకు బారులుదీరుతుండటంతో టీడీపీ నాయకులు బేజారెత్తిపోతున్నారన్నారు. దీంతో ప్రజలను మభ్య పెట్టడానికి దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మేడపాటి షర్మిలా రెడ్డి, శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ గుబ్బల తమ్మయ్య, మాజీ శాసన సభ్యుడు పసల కనక సుందరరావు, జెడ్పీటీసీలు కర్రి గౌరీ సుభాషిణి, పోడూరు గోవర్ధన, పెనుగొండ మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు రుణపడి ఉంటా



నాకు ఆసరా, సున్నా వడ్డీ, అమ్మఒడితో పాటు డ్వాక్రా రుణం రూ.2 లక్షలు రావడంతో ఇంటి వద్దే ఫ్యాన్సీ స్టోర్ పెట్టుకుని సంతోషంగా జీవిస్తున్నాను. నేను ఒక దుకాణానికి యజమానురాలు కావడం జగనన్న దయతోనే సాధ్యమైంది. ఆయనకు రుణపడి ఉంటాను. – **జద్దు లక్ష్మీతులసి, పేరుపాలెం**

ఆసరా మా కుటుంబాన్ని ఆదుకుంది



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన ఆసరా నాలుగు విడతలుగా రూ.46,800లు లబ్ధి పొందాను. ఆసరా మొత్తంతో పాటు సున్నా వడ్డీ రూ.21 వేలు రావడంతో మా ఇంటి వద్దే స్వీటు హోమ్ పెట్టుకుని కుటుంబాన్ని నెట్టుకువస్తున్నా. భర్త, కుమారుడు సహకరించడంతో వ్యాపారం లబివృద్ధి చెందింది. జగన్‌కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా. – **చిమిల్లి భవాని, గొల్లగూడెం, మొగల్తూరు**

మహిళా పక్షపాతి సీఎం జగన్



నరసాపురంలో ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరైన మహిళలు

నరసాపురం: ఆసరా పథకం కింద ఐదేళ్లలో నరసాపురం నియోజకవర్గంలో 3,787 డ్వాక్రా గ్రూపులకు రూ.154.28 కోట్లు వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేసినట్లు ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మిషన్ హైస్కూల్ రోడ్డులో ఉన్న హైవే గార్డెన్స్ వద్ద మున్సిపాలిటీలోని 11 నుంచి 27 వరకు వార్డులకు సంబంధించి వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రసాదరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళలను రుణమాఫీ అంటూ మోసగించారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నాలుగు విడతల్లో ఆసరా పథకం ద్వారా రుణమాఫీ చేసి స్వయం సహాయక సంఘాలను ఆదుకున్నారని తెలిపారు. ఈ ఐదేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన ప్రతి సంక్షేమ పథకంలో ముఖ్యమంత్రి మహిళలకు ప్రాధాన్యత ఇచ్చారని వివరించారు. సీఎం జగన్ మహిళా పక్షపాతిగా గుర్తింపు పొందారని అన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ మహిళల సంక్షేమానికి ఇంత భారీగా పెద్దపీట వేసిన దాఖలాలు లేవన్నారు. ఐదేళ్లలో కులం, మతం చివరకు పార్టీ కూడా చూడకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ అందించామని అన్నారు. మరో వైపు అభివృద్ధికి కూడా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెప్పారు. నరసాపురం నియోజకవర్గంలో వశిష్ట వంతెన, బియ్యపుతిప్ప ఫిషింగ్ హార్బర్ వంటి కీలక ప్రాజెక్టులకు అడుగులు పడ్డాయన్నారు. దేశంలో మూడోదిగా అతి పెద్ద ఫిషరీష్ యూనివర్సిటీని నెలకొల్పుకోగలిగామని చెప్పారు. మున్సిపాలిటీలో రూ.82 కోట్లతో తాగునీటి పైప్‌లైన్ల ఆధునికీకరణ చేస్తున్నామని చెప్పారు. రూ.220 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ ప్రాజెక్ట్ మంజూరయ్యిందని, మొదటి విడతగా రూ.87 కోట్లతో పనులు మొదలు పెడుతున్నామని చెప్పారు. డ్వాక్రా గ్రూపు మహిళలకు చెక్కును అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు వైకేఎస్, షేక్ బులిమస్తాన్, పార్టీ పట్టణాధ్యక్షుడు బూసరపు జయ, మహిళా అధ్యక్షురాలు కాగిత సత్యవాణి, కౌన్సిలర్లు గోరు రమాదేవి, కావలి రామసీత, జిల్లెళ్ల దిలీప్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

'సిద్ధం' సభను విజయవంతం చేయండి

వైఎస్సార్ సీపీ కన్వీనర్ గుడాల గోపి



పాలకొల్లు అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దెందులూరులో నిర్వహిస్తున్న 'సిద్ధం' ఎన్నికల శంఖారావ సభకు పాలకొల్లు నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువజనులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పార్టీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) పిలుపునిచ్చారు. పాలకొల్లులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గం నుంచి 90 బస్సులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. యలమంచిలి మండలం నుంచి 32 బస్సులు, పాలకొల్లు పట్టణం నుంచి 18 బస్సులు, పాలకొల్లు మండలం నుంచి 28 బస్సులు, పోడూరు మండలం నుంచి 12 మొత్తం 90 బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్సుల్లో వెళ్లే నాయకులు, మహిళలకు అవసరమైన ఏర్పాట్లు చేశామన్నారు. అలాగే నియోజకవర్గంలోని నలుమూలల నుంచి కార్లు, వ్యాన్లలో పెద్ద సంఖ్యలో తరలించడానికి ఏర్పాట్లు చేశామన్నారు. పేదలు, పెత్తందార్లకు మధ్య జరిగే యుద్ధంలో అంతిమంగా పేదలు విజయం సాధించనున్నట్లు తెలిపారు. పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ అమలు కాలేదని గోపి వివరించారు. రానున్న ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రి చేసుకోవడానికి పేదలంతా సిద్ధంగా ఉన్నారని ఆయన వివరించారు. బస్సులన్నీ పాలకొల్లు గాంధీబొమ్మల సెంటర్ నుంచి ఉదయం 8 గంటలకు బయల్దేరతాయని గోపి చెప్పారు.

కంచుమర్రు వెళ్లి పింఛన్ అందజేత



వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ లక్ష్మీదుర్గ

పాలకొల్లు అర్బన్: వయోభారంతో కుమార్తె ఇంటి వద్ద ఉంటున్న వృద్ధురాలికి గ్రామాంతరం వెళ్లి పింఛన్ అందజేసిన వలంటీర్ ఔదార్యమిది. పాలకొల్లు మండలం శివదేవునిచిక్కాల శివారు జొన్నలగరువుకు చెందిన వృద్ధురాలు మేడపాటి భాగ్యం వయోభారంతో అత్తిలి మండలం కంచుమర్రులో తన కుమార్తె ఇంటి వద్ద ఉంటోంది. వలంటీర్ మాంద్రుమాక లక్ష్మీదుర్గ తన సొంత ఖర్చులతో సుమారు 30 కిలో మీటర్లు దూరంలో ఉన్న వృద్ధురాలికి శుక్రవారం పింఛన్ అందజేసి తన సేవాభావాన్ని చాటుకుంది. వలంటీర్‌ను సచివాలయ ఉద్యోగులు అభినందించారు.

ఆడపిల్లలను కాపాడుకుందాం

పెనుగొండ: ఆడపిల్లలను రక్షించుకోవాలని, చదివించుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం.విజయకుమారి సూచించారు. శుక్రవారం చెరుకువాడ అంగన్‌వాడీ కేంద్రంలో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆడపిల్లలకు పోషణ, విద్య, ఆరోగ్యం, మానసిక ధైర్యం కల్పించాల్సిన ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో తల్లులు, కిశోర్ బాలికలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

మెగా సైన్స్ ఫెయిర్ అభినందనీయం



మెగా సైన్స్ ఫెయిర్‌ను సందర్శిస్తున్న గుడాల గోపి

పాలకొల్లు అర్బన్: విజ్ఞానాన్ని పెంచే అంశాలను వస్తు రూపంలో ప్రదర్శించిన విద్యార్థులు అభినందనీయులని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు మండలం ఉల్లంపర్రు మాంటిస్సోరి స్కూల్ ఆవరణలో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ కోసం ఏర్పాటు చేసిన మెగా సైన్స్ ఫెయిర్‌ను ఆయన సందర్శించి విద్యార్థులను అభినందించారు. మెగా సైన్స్ ఫెయిర్‌ను జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకటరమణ ప్రారంభించి మాట్లాడారు. సైన్స్ అభివృద్ధి చెందడం వలన మానవునికి అవసరమైన అనేక వస్తువులను సృష్టించబడ్డాయన్నారు. ఒకే పాఠశాల నుంచి 558 ప్రాజెక్టులను 650 విద్యార్థులు తయారు చేయడం ప్రశంసనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో జాతీయ, అంతర్జాతీయ సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు పాల్గొని బహుమతులు సాధించాలని కోరారు. టీటీడీ పాలక మండలి సభ్యుడు మేకా శేషుబాబు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సీహెచ్ సత్యనారాయణమూర్తి (బాబ్జి), ఎంబీసీ చైర్మన్ పెండ్ర వీరన్న, ఎంఈవోలు ఆర్ఎస్‌వీఎస్ గంగాధర శర్మ, గుమ్మళ్ల వీరాస్వామి, మాంటిస్సోరీ స్కూల్ అడ్మినిస్ట్రేటర్ ఎంఎస్ వాసు, సెక్రటరీ, కరస్పాండెంట్ ఎం.రాంప్రసాద్, ప్రిన్సిపాల్ ఎస్.వసంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దా



మొగల్తూరు - కొత్తకాయలతిప్ప రహదారిని ప్రారంభిస్తున్న చీఫ్ విప్ ప్రసాదరాజు

ఎమ్మెల్యే ప్రసాదరాజు

నరసాపురం రూరల్: తీరప్రాంతం నరసాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి విషయంలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దానని స్థానిక ఎమ్మెల్యే, చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శుక్రవారం మొగల్తూరులో వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతగానో సహకరించారన్నారు. నిధుల కేటాయింపు, మంజూరులో ఆయన నరసాపురానికి పెద్దపీట వేశారన్నారు. సముద్రతీరమైన నరసాపురంలో రోడ్ల అభివృద్ధికి తమ ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిందన్నారు. మొగల్తూరు మండలంలోని కొత్తకాయలతిప్పలో గత 15 ఏళ్ల క్రితం రహదారిని తిరిగి తన హయాంలోనే రూ.2 కోట్లతో నిర్మించామన్నారు. సత్రంపాలెం, పెదపల్లవ పాలెం రహదారికి రూ.10 కోట్లు నిధులు మంజూరు చేశామన్నారు. కొత్తకాయలతిప్ప గ్రామంలో రూ.2.60 కోట్ల నిధులతో తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకు, పైపులైన్ పనులకు ప్రసాదరాజు శంకుస్థాపన చేశారు. మొగల్తూరు నుంచి కెపీపాలెం, మొగల్తూరు నుంచి కొండావారిపాలెం, పాలకమ్మ చెరువు వరకు రూ.2 కోట్లతో నిర్మించిన ప్రధాన రహదారిని ఆయన ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ పార్టీ నాయకులు లోకం నాని, అందే బుజంగరావు, బోణం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

రూ.5 కోట్లతో రహదారి పనులు

పెనుగొండ: ఆచంట నియోజకవర్గంలో రూ.5 కోట్లతో రహదారి పనులు చేపట్టనున్నట్లు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేల్పూరు నత్తా రామేశ్వరం రహదారిని రూ.కోటితో చేపట్టనున్నట్లు తెలిపారు. సిద్ధాంతం జుత్తిగ రహదారిలో పెనుగొండ బ్రిడ్జిపై మరమ్మతులను రూ.35 లక్షలతో, కొడమంచిలి సిద్ధాంతం రహదారికి రూ.40 లక్షలు, మార్టేరు ప్రక్కిలంక రహదారి మరమ్మతులను రూ.45 లక్షలతో, అత్తిలి ఇరగవరం రహదారికి రూ.15లక్షలు, మార్టేరు వడలి రహదారికి రూ.55 లక్షలు, తామరాడ రామన్నపాలెం రహదారికి రూ.35 లక్షలు, రామేశ్వరం కవిటం రహదారికి రూ.52 లక్షలు, మార్టేరు కోడేరు రోడ్డుకు రూ.20 లక్షలు, పోడూరు మండలంలో రహదారులకు రూ.65 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తారని చెప్పారు.

పాలకొల్లు రూరల్ ఎస్సైగా హరికృష్ణ

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా డి.హరికృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్.శ్రీనివాస్ తూర్పుగోదావరి జిల్లాకు బదిలీ అయ్యారు.

అర్హులందరికీ న్యాయం



నత్తారామేశ్వరం లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేసిన ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు

పెనుమంట్ర: అర్హులందరికీ సమన్యాయం చేయాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. నత్తారామేశ్వరం గ్రామానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు శుక్రవారం తూర్పుపాలెం క్యాంప్ కార్యాలయంలో ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాలలో భాగంగా గ్రామాల్లో ఎప్పటికప్పుడు వలంటీర్ల ద్వారా అర్హులను గుర్తించి 90 రోజుల్లో వారికి లబ్ధిని చేకూరుస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల మాజీ కన్వీనర్ కర్రి రామలింగేశ్వరరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కర్రి రామిరెడ్డి, గ్రామ కమిటీ అధ్య క్షుడు తమనంపూడి అయ్యప్పరెడ్డి, మండల కన్వీనర్ గూడూరి దేవేంద్రుడు, ఎస్సీసెల్ అధ్యక్షుడు బుర్ర రవికుమార్, బీసీసెల్ అధ్యక్షుడు దొంగా దుర్గాప్రసాద్, బహుజన నాయకుడు చింతపల్లి గురుప్రసాద్ పాల్గొన్నారు.

మార్టేరులో వివేకానంద జయంతి ఉత్సవాలు

పెనుమంట్ర: మార్టేరు శ్రీ వేణుగోపాల ఆడిటోరియంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యాన నిర్వహించారు. పంచ గ్రామాల పాఠశాల విద్యార్థులు గ్రామంలో ఊరేగింపు అనంతరం చిర్ల సూర్యనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన సభకు ప్రముఖ వక్త వాడ్రేవు సుందరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణితంలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

డీఈవో ఆర్.వెంకటరమణ

పాలకొల్లు అర్బన్: గణితంపై విద్యార్థులకు ఉన్న భయాన్ని పోగొట్టి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.,వెంకటరమణ సూచించారు. పట్టణంలోని బీఆర్ఎంవీ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాలకొల్లు పట్టణం, పాలకొల్లు మండలం, యలమంచిలి, నరసాపురం పట్టణం, మండలం, మొగల్తూరు మండలాల్లో పనిచేస్తున్న 117 మంది గణిత ఉపాధ్యాయులకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణలో డీఈవో మాట్లాడారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పదో తరగతిలో ఎక్కువ మంది విద్యార్థులు గణితంలో ఫెయిల్ అవుతారన్నారు. కోర్సు డైరెక్టర్లుగా ఎంఈవోలు గుమ్మళ్ల వీరాస్వామి, ఆర్ఎస్‌వీఎస్ గంగాధర శర్మ, పాఠశాల హెచ్‌ఎం ఝాన్సీరాణి పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలకు కృషి చేయాలి

పెనుమంట్ర: ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా విద్యార్థులకు స్టడీ క్లాసులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంఈవో నాగేశ్వరరావు సూచించారు. శుక్రవారం సాయంత్రం మార్టేరు వేణుగోపాల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్టడీ క్లాసులను ఆయన పరిశీలించారు.

వాకర్స్ క్లబ్ ఆధ్వర్యాన కంటి చికిత్సలు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక వాకర్స్ క్లబ్ ఆధ్వర్యాన 4గురు పేదలకు కంటి చికిత్సలు చేయించారు. శుక్రవారం పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో రూ.20 వేల వ్యయంతో మొగల్తూరుకు చెందిన రాజోలు లక్ష్మి, జిన్నూరుకు చెందిన పతివాడ నాగలక్ష్మి, పెనుమదం గ్రామానికి చెందిన జుత్తిగ జయలక్ష్మి, పూలపల్లికి చెందిన జువ్వల నారాయణరావుకు చికిత్స చేయించారు. చికిత్స అంతరం వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు షేక్ పీర్ సాహెబ్, పోతుల ఉమా శంకరరావు, మానెం బసవరాజు, జవ్వాజి కళ్యాణ్, వంగా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు కష్టమొచ్చినప్పుడు ఏమయ్యారు ?

ప్రతిపక్ష నాయకులకు ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు ప్రశ్న



తూర్పుపాలెం సభలో మాట్లాడుతున్న శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు

పెనుగొండ: కరోనా కష్ట సమయంలో నియోజకవర్గ ప్రజలకు అండగా ఉండకుండా ప్రతిపక్ష నాయకులు ఎక్కడ ఉన్నారంటూ మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు ప్రశ్నించారు. తూర్పుపాలెంలో 4వ రోజు శుక్రవారం జరిగిన వైఎస్సార్ ఆసరా.. మనసారా కార్యక్రమంలో భాగంగా శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు డ్వాక్రా మహిళలకు చెక్కును అందించి ఘనంగా సత్కరించారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రతిపక్ష నాయకులు పాదయాత్ర అంటూ ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. నాలుగున్నరేళ్ల పాలనలో ప్రతి గుమ్మానికి నాలుగైదు సార్లు వెళ్లానన్నారు. ఇది ప్రజలకు తెలుసునన్నారు. మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తూ వారిని భయభ్రాంతులకు గురిచేయడం తగదన్నారు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మేడపాటి షర్మిలా రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు ప్రజలకు అడుగడుగునా అండగా నిలిచారన్నారు. దీనికి తార్కాణం నేడు శ్రీరంగనాథరాజుకు లభిస్తున్న ఆదరణే అన్నారు. గుంటూరు ఆసుపత్రితో పాటు కరోనాలో ప్రజలు ఆకలితో అలమటించకుండా సమస్యాత్మక ప్రాంతంలోనూ భోజన వసతి కల్పించిన మహనీయుడని కొనియాడారు. 15 ఏళ్ల పాలనలో ఏనాడైనా ప్రజలను ఆదుకున్నారా అంటూ టీడీపీ నాయకులను ప్రశ్నించారు. మహిళలంతా శ్రీరంగనాథరాజుకు అండగా నిలిచి మరోసారి సీఎంగా జగన్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ గుబ్బల తమ్మయ్య, మాజీ శాసన సభ్యుడు పసల కనకసుందరరావు, జెడ్పీటీసీలు కర్రి గౌరీ సుభాషిణి, పోడూరి గోవర్ధన, ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, పెనుగొండ మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ మామిడిశెట్టి కృష్ణవేణి, ఏపీ ఉమెన్ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ బొక్కా అరుణ, సర్పంచ్‌లు కోట సరోజిని, దిరిశాల విజయలక్ష్మి, మట్టా కుమారి, చుట్టుగుళ్ల పూర్ణిమ, గణేషుల శేషవేణి, గొట్టుముక్కల సోనియా రాణి, గుబ్బల ఉషారాణి, గుడాల శిరీష పాల్గొన్నారు.

బాలికలను విద్యావంతులుగా తీర్చిదిద్దండి



అవగాహన కల్పిస్తున్న స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పీడీ సుజాతారాణి

పాలకొల్లు అర్బన్: బాలికలను విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి తల్లిదండ్రులు బాధ్యత వహించాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సుజాతారాణి సూచించారు. పాలకొల్లు మండలం ఉల్లంపర్రులో అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం జరిగిన ఆడపిల్లలను ఎదగనిద్దాం.. ఆడపిల్లలను చదివిద్దాం కార్యక్రమానికి పీడీ హాజరై అంగన్‌వాడీ పరిధిలోని కిశోర బాలికలు, తల్లులకు పలు సూచనలు చేశారు. ఆడపిల్లలకు చిన్న వయస్సులో వివాహాలు చేయరాదని, అలా చేస్తే తల్లిదండ్రులు శిక్షార్హులవుతారన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలను పీడీ ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట సీడీపీవో సీహెచ్ ఇందిర, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మల్లేశ్వరి, అంగన్‌వాడీ వర్కర్లు నాగలక్ష్మి, భాగ్యలక్ష్మి ఉన్నారు.